తెలంగాణలో ప్రజాపాలన ప్రభుత్వం

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజాపాలన సాగుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ మూర్తి, దామరచర్లలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

దేవరకొండ : ప్రజాస్వామిక స్ఫూర్తిని తెలంగాణ ప్రజాప్రభుత్వం కొనసాగిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయజెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ,వైస్ చైర్మన్ రహత్ అలీ, జాలనర్సింహారెడ్డి, దేవేందర్‌నాయక్, వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, పున్న వెంకటేశ్, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం హాలియా పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం 28మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమనరేందర్‌రెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి, తహసీల్దార్ జయశ్రీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, వైస్ చైర్మన్ చంద్రకళ ఆంజనేయులు, మాజీ జెడ్పీటీసీ కష్ణారెడ్డి, మేనేజర్ అబ్దుల్ రషీద్, ఆర్ఎస్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీఓ సుజాత, కౌన్సిలర్లు అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, వెంకటయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : తెలంగాణ ప్రజాపాలన కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.


మిర్యాలగూడ : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


దేవరకొండ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్, తహసీల్దార్, అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయాల్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ హరిబాబు, అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ రేఖ మమత, చంద్రకళలు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అ ధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగా గ్రామాల్లోని గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాను ఏగరవేసి వందనం సమర్పించారు.

పెద్దవూర : ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అ ధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు.

నాగార్జునసాగర్ : ప్రజాపాలన దినోత్సవాన్ని సందర్భంగా మంగళవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాల్లో మువ్వన్నెల జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. నందికొండలో మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ అన్నపూర్ణ, గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజశేఖర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



హాలియా : మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.

డిండి: మండల కేంద్రంతో పాటు మండంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దానియల్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలన్ని ఆలపించారు.

చింతపల్లి: ప్రజాపాలన దినోత్సవాన్ని మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ కార్యాలయం ఎదుట డిప్యూటీ తహసీల్దార్ హర్షత్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యాదయ్య, సీడీపీఓ కార్యాలయంలో సీడీపీఓ సక్కుబాయి, ఎంఈఓ కార్యాలయం ఎదుట ఎంఈఓ గురువారావ్, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీదేవి, , సహకార కార్యాలయం ముందు చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య గ్రామపంచాయతీ కార్యాలయ లలో పంచాయతీ కార్యదర్శులు పథకాలు ఆవిష్కరించారు.

కొండమల్లేపల్లి : సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం జాతీయ జెండాలను ఎగురవేశారు. కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాంరెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి డాకునాయక్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం సందర్భంగా కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు.


మిర్యాలగూడ : జాతీ జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్


నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, తదితరులు


డిండి : జాతీయగీతాన్ని ఆలపిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు, తదితరులు


మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో..


పెద్దవూర : తహసీల్దార్ కార్యాలయంలో..


అడవిదేవులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ


త్రిపురాం : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ విజయ కుమారి


తిరుమలగిరి(సాగర్) : తహసీల్దార్ కార్యాలయంలో..


కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


చింతపల్లి : పీఏసీఎస్ కార్యాలయంలో..


పెద్దఅడిశర్లపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..

క్లుప్తంగా

ఎక్స్‌గ్రేషియా పత్రాలు అందజేత

చందంపేట : చందంపేట మండలంలోని పాత తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన మాన్యం నిరంజన్ మేకల గత నెలలో కురిసిన వర్షాలతో గుట్టపై నుంచి జారిపడి మృతిచెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాగా రూ.5లక్షల నగదును మంజూరు చేసింది. ఆ నగదును బుచ్చమ్మ అకౌంట్లో జమ చేసింది. మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ ఇందుకు సంబంధించిన పత్రాలను బాధితురాలకి బుచ్చమ్మకు అందజేశారు.

యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఏడుకొండల్

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండలంలోని కోదండాపురం గ్రామానికి చెందిన ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల బాబురావు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏడుకొండ్‌యాదవ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్లమ్మ మృతి బాధాకరం

డిండి : మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన ఎర్ర ఎల్లమ్మ మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎర్రగుంటపల్లిలో ఎల్లమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మీపతి, తులసీరామ్, వెంకటయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి


విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న భక్తులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని మల్లెల గట్టుపై ఉన్న గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేందస్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములమంత్రయజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో పతాక ఆవిష్కరణ, బైక్ ర్యాలీ, స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, యుగంధర్ రెడ్డి, దేవస్థానం అధ్యక్షులు జంగాచారి, కిరణ్, శ్రీనివాసచారి, గోవర్ధనచారి, భాస్కరాచారి, వీరాచారి, కోటచారి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

దేవరకొండ : ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలపై దృష్టి సారించలేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జునైద్, శివకుమార్, నూతన్, సాయి, వికాస్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

నేడు హాలియాకు మంత్రి కోమటిరెడ్డి రాక

హాలియా : పట్టణంలోని లక్ష్మీ నరసింహా ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించే సాగర్ నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సన్మాన కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డితో పాటు నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, స్థానిక నాయకులు హాజరవుతున్నట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు.

రైల్వే గేట్ మరమ్మతులకు ప్రజలు సహకరించాలి

వేములపల్లి(మాడుగులపల్లి) : ఈనెల 18, 19, 20 తేదీల్లో మాడుగులపల్లి మండలంలోని కుక్కడం, పెద్దదేవులపల్లి గ్రామాల మధ్య ఉన్న ఎల్‌సీ–64 రైల్వే గేట్‌కు మరమ్మతులు చేపడుతున్నట్లు కుక్కడం రైల్వే స్టేషన్ మాస్టర్ బి.వెంకటేష్ మంగళవారం తెలిపారు. రైల్వే గేట్‌కు మరమ్మతులు చేపడుతున్నందున ఈ మూడు రోజులు గేట్‌ను మూసివేస్తున్నట్లు ప్రయాణికులు పూసలపాడు మీదుగా రైల్వే గేట్ ఎల్‌సీ–63 మీదుగా వెళ్లాలని సూచించారు. రైల్వే పనులకు ప్రజలు ఆటంకం కలిగించకుండా సహకరించాలని స్టేషన్ మాస్టర్ కోరారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత


పిచ్చి మొక్కలు తొలగిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

దేవరకొండ : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. పట్టణంలో చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ వాహనాలకు తడి, పొడి చెత్త వేరు చేసి అందించాలని ఆయన సూచించారు. అనంతరం బస్టాండ్ వద్ద మాస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రహత్‌అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చందంపేట : నేరెడుగొమ్ము మండల ఆదర్శ పాఠశాలలో పీజీటీ తెలుగు, గణితం, సాంఘిక శాస్త్రం , తెలుగు, హిందీ సబ్జెక్టులను బోధించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ఆ పాఠశాల నేనావత్ లాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బీఈడీ పూర్తి చేసి టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా నారాయణరెడ్డి

డిండి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా నారాయణరెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మోడల్ స్కూల్‌లో కొనసాగిన ప్రిన్సిపాల్ కరుణాకర్ సస్పెండ్ కావడంతో అదే పాఠశాలలో పీజీటీగా విధులు నిర్వర్తిస్తున్న ఏ. విజయను ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా నిమించారు. ఇటీవల ఆమె బదిలీ కావడంతో నారాయణరెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు శాలువా కప్పి ఆయనను సన్మానించారు.

నెహ్రూ హయాంలోనే ప్రజాపాలనకు బీజం


మాట్లాడుతున్న భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాలంలోనే తెలంగాణాలో ప్రజాపాలనకు బీజం పడిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాసీం రిజ్వీ నియంతృత్వానికి వ్యతిరేకంగా, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరాటాన్ని గుర్తించిన ప్రధానమంత్రి నెహ్రూ హోంమంత్రి పటేల్ ఆధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం రాజుపై ఒత్తిడి పెంచి తానే స్వయంగా పాలన నుంచి తప్పుకునేలా చేసి ప్రజాపాలన నెలకొల్పారన్నారు. అప్పటికింకా బీజేపీ లేదని అవగాహన లేని బీజేపీ నాయకులు సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా చెబుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకుగాను నార్కట్‌పల్లి– అద్దంకి రహదారిని పునరుద్ధరించేందుకుగాను సుమారు రూ.110కోట్లతో ఫ్లైవర్ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో విపరీతమైన రద్దీ ఉన్న చోట నాలుగు ఫ్లైఓవర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేములపల్లి మండల కేంద్రంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి, దామరచర్ల, మాడుగులపల్లి మండలాల్లో డ్రెయినేజీలు, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని తెలిపారు. పట్టణంలోని రామచంద్రగూడెం వై జంక్షన్, నందిపాడు చౌక్, చింతపల్లి క్రాస్ రోడ్డు, ఈదులగూడ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికిగాను నేడు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. తక్కువ వ్యవధిలోనే, అత్యంత నాణ్యతతో కూడిన నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైభవంగా అనంత పద్మనాభ స్వామి వ్రతం

మిర్యాలగూడ : మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి జన్మదినం సందర్భంగా మంగళవారం మహిళలు వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాదూరి సంజీవరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, యాదమ్మ, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, పద్మాకర్‌రెడి పాల్గొన్నారు.


వ్రతంలో పాల్గొన్న మహిళలు

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి

చింతపల్లి : మండల పరిధిలోని ఘడియ గౌరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని చెట్టిపల్లి అంకితకు పదిలో 10జీపీఏ సాధించినందుకు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం నీరుడు అంజయ్య స్థానిక గ్రామస్తులు, జి. ఈశ్వరయ్య ఆర్టీసీ కండక్టర్ విద్యార్థినికి రూ.1000, ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.500 నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వాణికుమారి, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం


మిర్యాలగూడ : తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన


దేవరకొండ : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

మిర్యాలగూడ : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చిట్టిబాబునాయక్, సంపత్, శ్రీనివాస్‌రెడ్డి, వీరకోటి రెడ్డి, లలితహాతీరాంనాయక్, ఇలియాస్‌ఖాన్, సైదయ్యయాదవ్, సైదిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణ, పాల్గొన్నారు.

దేవరకొండ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీవీఎన్ రెడ్డి, సుభాష్, బాలయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రవి, రాజు, పాల్గొన్నారు.

హాలియా : తెలంగాణ తల్లి విగ్రహాల స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ అనుముల మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ నేతలు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాల దండ సమర్పించి నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, టౌన్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ డైరెక్టర్ రాంబాబు, మాజీ సర్పంచ్ నాగరాజు, నాయకులు ఉన్నారు.

సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే


దేవరకొండ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీపీఐ నాయకులు


మిర్యాలగూడ అర్బన్: ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో..

దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేప సుదర్శన్‌రెడ్డి, రామస్వామి, రంగారెడ్డి, వెంకట్రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరి విముక్తి చేసింది సాయుధ పోరాటమే

త్రిపురారం : వెట్టి చాకిరి నుంచి విముక్తి చేసింది తెలంగాణ సాయుధ పోరాటమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం సాయుధ పోరాట వారోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కామారెడ్డిగూడెంలో సాయుధ పోరాట వీరుడు చలమారెడ్డి సతీమణి శశిరేకమ్మకు శాలువా కప్పి సన్మానించారు. సీపీఎం మండల కార్యదర్శి శ్రీను, వెంకన్న, ఇద్దయ్య, ఇద్దయ్య, రాములు, బిక్షం, రామచంద్రు, వెంకమ్మ 'తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరులో..

తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వరర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, గురువయ్య, చంద్రశేఖర్, చరణ్ రాజు, శేఖర్, శివ, బాల నారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.


త్రిపురారం : నిడమనూరులో అమర వీరులకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఎంసీపీఐ(యూ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ సాయుధ పోరాట యోధులకు నివాళులర్పించారు.